క్లుప్తంగా...

ఆహ్వానం



ఆహ్వాన పత్రిక అందజేస్తున్న భాస్కర్

మల్కాజిగిరి: మల్కాజిగిరి మహంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్భంగా పీవీఎస్ కాలనీలో నుంచి జరిగే ఫలహారం బండి ఊరేగింపునకు రావాలని కోరుతూ నిర్వాహకుడు భాస్కర్ ముదిరాజ్ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, నాయకులు జగదీష్‌గౌడ్, నిరంజన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన



మల్కాజిగిరి: మల్కాజిగిరిలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో శుక్రవారం సామూహిక కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. ఈ నెల 16వ తేదీ ఆదివారం బోనాలు, సోమవారం మధ్యాహ్నం రంగం(భవిష్యవాణి) మధ్యాహ్నం 2 గంటలకు పోతరాజు గావుపట్టుట, సాయంత్రం 5 గంటలకు అమ్మవారిని సాగనంపుట కార్యక్రమం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

శ్రీవారికి బంగారు హారం



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర దేవస్థానంలోని శ్రీవారికి గౌతంనగర్‌కు చెందిన అజ్ఞాత భక్తుడు సుమారు 48 గ్రాముల బంగారు హారాన్ని విరాళంగా అందజేశారు. బంగారు గుండ్ల హారానికి ఒక వైపు లక్ష్మీదేవి, మరో వైపు గోదాదేవి అమ్మవార్లతో తయారు చేయించారని ఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు.

భాష్యంలో ఘనంగా ఫ్రెషర్స్ డే



మేడిపల్లి: బోడుప్పల్ బుద్దానగర్‌లోని భాష్యం ఉన్నత పాఠశాలలలో పూర్వ విద్యార్థులకు శుక్రవారం పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జోనల్ ఇన్‌చార్జి అంకమరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేవలం చదువుకు ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా సమాజ సేవ, దేశభక్తి, క్రమశిక్షణ తదితర వాటిపై శిక్షణ ఇచ్చి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా చేస్తుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి మాట్లాడుతూ.. భాష్యంలో ఒకే కుంటుంబ అనే భావన ఉందన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ టెస్ట్‌లో 6వ ర్యాంకు పొందిన బి.ఆదినాథ్, 9వ ర్యాంకు ఆర్.జితీషకు మెడల్స్, నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేశారు.

భరోసా యాత్ర భయంతో ఎమ్మెల్యే డ్రామా యాత్ర



హబ్సిగూడలో కాంగ్రెస్ భరోసా యాత్రలో పరమేశ్వర్‌రెడ్డి

హబ్సిగూడ: భరోసా యాత్రకు ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే అది చూసి ఓర్వలేక ఎమ్మెల్యే డ్రామా యాత్ర చేపట్టారని ఉప్పల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం డివిజన్ అధ్యక్షుడు కాలేరు జైనవీన్ ఆధ్వర్యంలో చేపట్టిన కాంగ్రెస్ భరోసా యాత్రకు పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గాంధీ గిరిజన బస్తీ తదితర కాలనీల్లో భరోసా యాత్ర సాగింది. అనంతరం పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలతో మోసం చేస్తున్నాయన్నారు. టీపీసీసీ ప్రతినిధులు మేకల శివారెడ్డి, తోఫిక్, పసుల ప్రభాకర్‌రెడ్డి, కంది ఆగిరెడ్డి, బోరంపేట కృష్ణ ముదిరాజ్, రఘుపతిరెడ్డి, గిరిబాబు పాల్గొన్నారు.



ఆహ్లాదం.. ఆహ్వానం..

మేడిపల్లి: పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న గూడెం పెద్ద చెరువు సందర్శకులను ఆకట్టుకుంటోంది. రూ.13.50 కోట్లతో చెరువు సుందరీకరణ పనులు చేపట్టారు. తొలి విడత పనులు పూర్తి కాగా రెండో విడత పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ట్యాంక్ బండ్ తరహాలోనే మినీ ట్యాంక్‌బండ్ మాదిరి ఈ పనులను చేపడుతున్నారు. పచ్చని చెట్లతోపాటు ఆహ్లాకరమైన వాతారణం ఉండే విధంగా ఇక్కడ పనులు చేపడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళ వచ్చే సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. పిల్లలు, పెద్దలతో ఆహ్లాకరమైన వాతావరణంలో సరదాగా గడుపుతున్నారు.

ఆకట్టుకుంటున్న గూడెం పెద్ద చెరువు

- పెద్దసంఖ్యలో సందర్శకులతో కిటకిట
- రూ.13.50 కోట్లతో సుందరీకరణ పనులు
- ట్యాంక్ బండ్‌ను తలపించేలా పనులు
- పెద్దలకు, పిల్లలకు క్రీడా పరికరాలు

ట్యాంక్‌బండ్ తరహాలో..

ట్యాంక్‌బండ్ తరహాలో గూడెం చెరువులో పనులు చేపట్టారు. గూడెం చెరువు 28 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. రూ.13.50 కోట్లతో పనులు చేపట్టారు. రూ.5 కోట్లతో రిటర్నింగ్ వాల్ పనులు, రూ.8.50 కోట్లతో బ్యూటిఫికేషన్ పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బతుకమ్మ ఘాట్, దసరా ఉత్సవాలు జరుపుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు, స్వాగత తోరణాలు, చిన్న పిల్లలకు ప్లే ఏరియా, ఓపెన్ ఎయిర్ జిమ్, వ్యూ పాయింట్, వాకింగ్ ట్రాక్, హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయనున్నారు. వివిధ రకాల పూల మొక్కలతో గార్డెన్, పచ్చని చెట్లు, పిల్లలకు, పెద్దలకు అందుబాటులో ఉండే విధంగా చెరువును సుందరీకరిస్తున్నారు.

పర్యాటక కేంద్రంగా చెరువు

పీర్జాదిగూడలోని గూడెం పెద్ద చెరువుకు సుందరీకరణ పనులు చేపట్టి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ పనులు చేపట్టిన తర్వాత నగర ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. నిత్యం సందర్శకులతో కిటకిటలాడుతోంది. పచ్చదనాన్ని పెంపొందించి, ఆహ్లాదాన్ని పెంచేవిధంగా మొక్కలు నాటారు.

నాడు మురికి కూపం.. నేడు సుందరంగా

ఒకప్పుడు తాగునీరు, సాగునీరు అందించిన గూడెం పెద్ద చెరువు మురికి కూపంగా మారింది. ఎగువ ప్రాంతంలోకి డ్రైనేజీ, మురుగు నీరు వచ్చి చెరువులో చేరేది. ప్రస్తుత పాలకవర్గం ఏర్పడిన తరువాత ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగునీటిని చెరువులోకి రాకుండా వేరే మార్గం ద్వారా మూసీలో కలిపారు. సుందరీకరణ పనులు చేపట్టి ఆహ్లాదం, ఆనందం వికసించే విధంగా పనులు చేపట్టారు. దీంతో సందర్శకులు వచ్చి సేద తీరుతున్నారు.



పచ్చదనం పెంపొందించే విధంగా..



గూడెం చెరువు చుట్టూ పచ్చదనం పెంపొందించే విధంగా సుందరీకరణ పనులు చేపట్టాం. తొలి విడత పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాం. రెండో విడత కింద వాకింగ్ ట్రాక్ పనులు త్వరలో చేపట్టనున్నాం. ప్రతిరోజూ పెద్దలు, పిల్లలు ఇక్కడకు వచ్చి సరదాగా గడుపుతున్నారు. ఆహ్లాకరమైన వాతావరణం, పచ్చదనాన్ని పెంపొందించి ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచేవిధంగా అధికారులు, పాలకవర్గం కృషి చేస్తున్నాం.

– జక్క వెంకట్‌రెడ్డి, మేయర్ పీర్జాదిగూడ

పేద వర్గాల పెన్నిధి సర్వాయి పాపన్నగౌడ్



సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

అల్వాల్: పేద వర్గాల పెన్నిధిగా సర్వాయి పాపన్నగౌడ్ చరిత్రలో నిలిచిపోయారని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఓల్డ్ అల్వాల్‌లో నేమూరి గణేష్‌గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నేమూరి సాయిరాంగౌడ్, అల్వాల్ గౌడ సంఘం సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లితో కలిసి ఆవిష్కరించారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గోల్కొండను పాలిస్తున్న ముస్లిం రాజును ఎదురించి పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఆనాటి కాలంలోనే సంక్షేమ పథకాలను ప్రజలకు అమలు చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని, అందులో భాగంగా కులవృత్తుల వారికి ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్‌గౌడ్, స్వామిగౌడ్, పల్లె రవి, కార్పొరేటర్లు శాంతిరెడ్డి, జితేంద్రనాథ్, సబితాకిషోర్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

తాత్కాలిక సీజేకు సత్కారం



తాత్కాలిక సీజే నవీన్‌రావును సత్కరిస్తున్న సుంకర నరేష్

కుషాయిగూడ: తెలంగాణ హైకోర్టు తాత్కాలిక సీజేగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ నవీన్‌రావును కుషాయిగూడకు చెందిన హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఆయన వెంట న్యాయవాది పుసులూరి శశికిరణ్ ఉన్నారు.

ఘనంగా గంగాభవానీ అమ్మవారి కల్యాణం



గంగా భవాని కల్యాణంలో ఎమ్మెల్యే తదితరులు

రామంతాపూర్: చిన్న చెరువు ప్రాంగణంలోని శ్రీగంగా లక్ష్మీ భవానీ దేవాలయంలో శుక్రవారం అమ్మవారి కల్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రంలో గంగమ్మ తల్లి ఆశీర్వాదంతో విస్తారంగా వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. అతి తక్కువ కాలంలోనే దేవాలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దిన కమిటీ సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధీటి మల్లయ్య, ఆలయ అధ్యక్షుడు పూస సత్తయ్య, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, కాపర్తి మోహన్, కృష్ణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి



చంద్రయాన్-3 స్క్రీన్‌పై చూస్తున్న విద్యాజ్యోతి పాఠశాల విద్యార్థులు

బోడుప్పల్: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు సాంకేతికతతో వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారిస్తే భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని విద్యాజ్యోతి హైస్కూల్ పాఠశాల డైరెక్టర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఇస్రో చేపట్టిన చంద్రయాన్-3 లాంచ్ సందర్భంగా పాఠశాల్లో ప్రత్యక్ష ప్రసారాన్ని స్క్రీన్‌పై చూపిస్తూ పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ అనిల్ కుమార్, అయ్యంగార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలిమ తదితరులున్నారు.

బాక్స్‌డ్రైన్ పనులు పూర్తి చేయాలి



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

మల్కాజిగిరి: విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీలో నిలిచిపోయిన బాక్స్ డ్రైన్ పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయనను కలిశారు. బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టి మధ్యలోనే నిలిపేశారని, దీంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పనులు నిలిపివేసేందుకు గల కారణాలను ఈఈని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే స్థానికంగా సమస్య ఉంటే పరిష్కరించి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, గుండా నిరంజన్, ఎస్ఆర్ ప్రసాద్, శంకర్‌రావు, శ్రీనివాస్‌యాదవ్, శర్మ, నాగరాజు పాల్గొన్నారు.

అక్షరలో బోనాల సంబరాలు



అక్షర పాఠశాలలో బోనాల ఉత్సవాల్లో చిన్నారులు

కుషాయిగూడ: ఆషాఢమాస బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం కుషాయిగూడలోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు హాజరైన విద్యార్థులు బోనమెత్తారు. శివసత్తులు, పోతరాజుల విన్యాసాలతో చిన్నారులు హోరెత్తించారు. ఆట పాటలతో బోనాల ఊరేగింపుతో పండగ వాతావరణం నెలకొంది.

కమిషనర్‌ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్



పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన దర్గా దయాకర్‌రెడ్డి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణను శుక్రవారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్, పీర్జాదిగూడ బీఆర్ఎస్ అధ్యక్షుడు దర్గా దయాకర్‌రెడ్డి కమిషనర్‌తో కలిసి పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశగోని శ్రీనివాస్‌గౌడ్, పీఎంసీ బీఆర్ఎస్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ పాశం రాజుయాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతల నర్సింహరెడ్డి, దుబ్బాక జైహింద్‌గౌడ్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ ఎలక్ట్రానిక్స్‌లో మంచి భవిష్యత్



చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డిని సన్మానిస్తూ..

కీసర: ఇంజినీరింగ్‌లో ఎలక్ట్రానిక్స్ రంగం విద్యార్థులకు మంచి భవిష్యత్‌తో పాటు ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని చేవెళ్ల ఎంపీ జి.రంజిత్‌రెడ్డి అన్నారు. చీర్యాలలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం 5 రోజులుగా ఎలక్ట్రానిక్ వాహనాలు, భద్రతపై నిర్వహించిన సాధికారిక నైపుణ్య శిక్షణ ముగింపులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బ్రిటిష్ గవర్నమెంట్‌తో అనుసంధానమైన ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. బ్రిటిష్ హైకమిషన్ డిప్యూటీ కమిషనర్ గ్యారత్, హైదరాబాద్‌లోని టీహబ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్‌చర్ల, ఎస్‌పీటీసీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ వేల్స్ శిక్షకులు విలియం డేవిస్, పాల్ గ్రిఫిత్, అధినేతలు హరీష్‌లోకన్, గగన్ అగర్వాల్, కళాశాల ప్రిన్సిపల్ డా.ఉదయ్ కుమార్, అధ్యాపకులు రాధిక పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా



నాచారం ఓల్డ్ విలేజ్‌లో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

మల్లాపూర్: నాచారం ఓల్డ్ విలేజ్‌లో భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయితే మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాచారం ఓల్డ్ విలేజ్‌లో రూ.84 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాచారం డివిజన్‌ను అన్నివిధాలా లఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. 30 ఏళ్ల క్రితం వేసిన డ్రైనేజీ తప్ప, ఎన్నో ప్రభుత్వాలు మారినా పట్టించుకోలేదన్నారు. ప్రసుత్తం భూగర్భ డ్రైనేజీకి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. దశలవారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో జలమండలి జీఎం సంతోష్ కుమార్, డీజీఎం సతీష్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, శ్రీశైలం, పాండు రంగం, జగ్ననాథం, నాగేశ్వర్, ఎల్లేష్, యాదగిరి, బీఆర్ఎస్ నేతలు ముత్యంరెడ్డి, అంజి, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరామ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి

మాజీ మేయర్ బొంతు రామ్మోహన్



బస్తీల్లో పర్యటిస్తున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని కేసీఆర్‌నగర్‌లోని పలు బస్తీలు, కాలనీల్లో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ బస్తీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, తాగునీటి బిల్లులు మూడు రేట్లు అధికంగా వస్తున్నాయని, నోటరీలను రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని స్థానిక బస్తీవాసులు ఆయనను కోరారు. ఈ సందర్భంగా బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిదేళ్లుగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేసీఆర్‌నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, మేకల హనుమంత్‌రెడ్డితో పాటు స్థానికులు స్వామి, నాగరాజు, రాంచందర్, చందర్ రాయుడు, యాదగిరి, బాలరాజ్, కిష్టయ్య, టీఆర్ఎస్ నేతలు ఇంద్రసేనారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ప్రతి సమస్యను పరిష్కరిస్తా

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



ఉప్పల్ డివిజన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు

ఉప్పల్: ఉప్పల్ డివిజన్‌లో గురువారం ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, వివిధ కాలనీ సంఘాల నేతలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆయన తెలిపారు. చిన్న చిన్న సమస్యలే కానీ స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్న మాట వాస్తవమేనని, ప్రజలు చెప్పిన సమస్యలను వెంటనే అధికారులతో సంప్రదించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉప్పల్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బొడ్రాయి, హనుమసాయినగర్, విజయపురి కాలనీ, సాయిరాం కాలనీ, శాంతినగర్, న్యూశాంతినగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి, లేతాకుల రఘుపతిరెడ్డి, మస్క సుధాకర్, మేకల మధుసూదన్‌రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, పల్లె నర్సింగరావు, స్వీట్‌హౌజ్ రాజు, ఐలేష్, చింతల నర్సింహరెడ్డి, రాణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండగకు అన్ని ఏర్పాట్లు

పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి



కాలనీవాసులతో చర్చిస్తున్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కమలానగర్ కాలనీలో శ్రీపోచమ్మ ఆలయాన్ని శుక్రవారం పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి సందర్శించి కాలనీ అధ్యక్ష కార్యదర్శులు, ఆలయ నిర్వాహకులతో బోనాల పండగ ఏర్పాట్లను సమీక్షించి బోనాల పండగను వైభవంగా నిర్వహించాలన్నారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాయకులు ఏనుగు మనోరంజన్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, పన్నాభాయ్, అనిల్, కిషోర్, రమణారెడ్డి, మోహన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రామకృష్ణ, యాదగిరి, లక్ష్మి, బాలయ్య, సురేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయ్య, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్, తిలక్‌బాబు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ కాంగ్రెస్‌తోనే సాధ్యం



కాలనీ నేస్తం, కాంగ్రెస్ హస్తం కార్యక్రమంలో పాల్గొన్న నందికంటి శ్రీధర్

అల్వాల్: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని డీసీసీ మేడ్చల్ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం వెంకటాపురం డివిజన్ గొల్లగూడ కమాన్ నుంచి కాలనీ నేస్తం, కాంగ్రెస్ హస్తం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ కేసీఆర్ ఒక్కరితోనే తెలంగాణ రాష్ట్రం రాలేదన్నారు. రాష్ట్ర సాధనను అధికార దాహం కోసం వారు ఉపయోగించుకున్నారే తప్ప ప్రజలకు జరిగిన మేలు ఏమీ లేదన్నారు. సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించాలన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం, చేయూత ద్వారా రూ.4 వేల పింఛన్, ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల సాయం, రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో నిమ్మ అశోక్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కృష్ణగౌడ్, శంకర్ ప్రభాకర్, సాయికుమార్, ఆశారాణి పాల్గొన్నారు.

స్వచ్ఛత అందరి బాధ్యత

కుషాయిగూడ: స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించినప్పుడే స్వచ్ఛత సాధ్యమవుతుందని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై స్వచ్ఛత ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛత సామాజిక అంశంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించినప్పుడే వందశాతం స్వచ్ఛత సాధ్యమవుతుందన్నారు. ఆ దిశగా అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌పీసీఎల్ మేనేజర్ ఉదయ్‌కృష్ణ, సేఫ్టీ ఆఫీసర్ పృథ్విరాజ్, సిబ్బంది బాలయ్యగౌడ్, శ్యాంకుమార్, శ్రీశైలం, సత్యనారాయణ, పవన్‌కుమార్, కృష్ణారెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు జౌండ్ల సత్తిరెడ్డి, కనక రాజుగౌడ్, బత్తుల శ్రీకాంత్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి హెచ్‌పీసీఎల్ వద్ద స్వచ్ఛత పక్వాడాలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి